క్లుప్తంగా

యాచకులకు రగ్గుల పంపిణీ



అమలాపురంలో రోడ్డు పక్కన నిద్రిస్తున్న యాచకునికి రగ్గు కప్పుతున్న కోనసీమ ఆహార నిధి ప్రతినిధి

అమలాపురం టౌన్: పగలంతా యాచికం చేసుకుని రాత్రయితే చలి వణికిస్తున్నా రోడ్డు పక్కనే ప్లాట్‌ఫాంపై పడుకున్న యాచకులకు కోనసీమ ఆహార నిధి సంస్థ ప్రతినిధులు బుధవారం రాత్రి రగ్గులు అందించి మానవత్వాన్ని చాటారు. అలాగే స్థానిక లూయీ అంధుల పాఠశాలలో విద్యార్థులకు కూడా రగ్గులను అందజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరంశెట్టి సతీష్, సంస్థ సభ్యులు గట్టెం సత్యనారాయణ, వీరు, నామన ధాన్యశ్రీ, చీకట్ల కిరణ్, పోలిశెట్టి నవీన్, మహేష్, అయ్యప్పస్వామి తదితరులు ఈ వితరణ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని లారీలో లోడ్ చేసిన దృశ్యం

అల్లవరం: స్థానిక సొసైటీ పరిధిలోని అల్లవరం, కోడూరుపాడు రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా ధ్యానం కొనుగోళ్లు చేపట్టామని సొసైటీ చైర్మన్ యల్లమిల్లి సుభాష్ చంద్రబోస్ గురువారం తెలిపారు. కోడూరుపాడులోని రైతులు మనువర్తి సూర్యనారాయణ, ఉదయ్‌భాస్కర్, చిలుకూరి కిషోర్‌బాబు నుంచి గురువారం ధాన్యం సేకరించి రైస్ మిల్లుకి తరలించామన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి గంగాధర్, వీఏఏ శ్రావణి పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యంతో నిందితుడు సూరిబాబు

ముమ్మిడివరం: అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఈబీ ఎస్ఐ సీహెచ్ రాజేష్ గురువారం తెలిపారు. కాట్రేనికోన మండలం మొల్లేటిమొగకు చెందిన సంగాని సూరిబాబు మద్యం విక్రయిస్తుండగా పట్టుకుని అతని వద్ద నుంచి 186 సీసాల మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచామన్నారు.

కన్నుల పండువగా లక్ష్మీగణపతి హోమం



కొంకాపల్లిలో నిర్వహిస్తున్న లక్ష్మీగణపతి హోమం

అమలాపురం టౌన్: పవిత్ర కార్తిక మాసం సందర్భంగా పట్టణంలోని కొంకాపల్లిలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో గురువారం రాత్రి లక్ష్మీగణపతి హోమం కన్నుల పండువగా సాగింది. కొంకాపల్లికి చెందిన భక్తులు ఈ హోమాన్ని ఆద్యంతం తిలకించి గణపతి కృపకు పాత్రులయ్యారు. చిక్కాల చిన్నా దంపతులు కర్తలుగా హోమాన్ని గావించారు. హోమం అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

కంటి శస్త్రచికిత్సలు విజయవంతం

యానాం: యానాం లయన్స్ క్లబ్ పిల్లారాయ, శ్రీమతి రాజేశ్వరీ రామకృష్ణన్ లయన్స్ వైద్యశాల సంయుక్తంగా గత నెల 25న నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆపరేషన్లు అవసరమని గుర్తించిన 20 మందికి కంటి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పులవర్తి శ్రీను, దంగుడు బియ్యం సత్యనారాయణ తెలిపారు.

నేటి నుంచి రీజనల్ సైన్స్ ఎగ్జిబిషన్

యానాం: స్థానిక రాజీవ్‌గాంధీ ఇంగ్లిష్ మీడియం ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్ర, శనివారాల్లో ప్రాంతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ 2023–24ను నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్‌ప్రవీణ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ నుంచి విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించనున్నారన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఆర్ఏఓ మునిస్వామి, ఎస్ఎస్ఏ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు హాజరుకానున్నారని తెలిపారు.



కొమరిగిరిపట్నంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శేషగిరిరావు



నంగవరంలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాల పట్టికను ఆవిష్కరిస్తున్న నాయకులు



కాట్రేనికోనలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు నేలకిషోర్



కామనగరువులో సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డుని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి తదితరులు

నిరుపేద కుటుంబాల్లో వెలుగులు

- మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి
- ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు



సంక్షేమ పథకాల లబ్ధి గణంకాల ఫ్లెక్సీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సత్య నాగేంద్రమణి

అమలాపురం టౌన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి అన్నారు. స్థానిక 28, 29 వార్డులకు సంబంధించి విద్యుత్‌నగర్ వార్డు సచివాలయం వద్ద గురువారం జరిగిన ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే॰ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల లబ్ధి ఫ్లెక్సీని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, కౌన్సిలర్లు గోపి రాజీ, చిత్రపు రామకృష్ణ, పట్టణ గృహ సారథుల కన్వీనర్ ఈతకోట శ్రావణ్‌కుమార్, ఉండ్రు బాబ్జి పాల్గొన్నారు.

అల్లవరం: కొమరగిరిపట్నం–1 సచివాలయంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సర్పంచ్ రాకాపు విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిని సాధించాలన్నా, పేదవాడికి సంక్షేమం పారదర్శకంగా పంపిణీ కావాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధి బోర్డుని ప్రారంభించారు. కార్యక్రమంలో టీఏసీ మెంబర్ కుడుపూడి శ్రీను, ఎంపీటీసీ పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, గృహ సారథుల మండల కన్వీనర్ తిక్కా ప్రసాద్, సర్పంచ్ బర్రే సీతారత్నం, ఏఎంసీ డైరెక్టర్ నిమ్మకాయల శేఖర్, కడలి లక్ష్మణరావు, కొనుకు బాబూరావు, జాన్‌తాతారావు, మోసుగంటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: అర్హులందరికీ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. మండలంలోని నంగవరం, సన్నవిల్లి సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధి పట్టికను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు, మండల ఆర్బీకే చైర్మన్ మానే శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు వంగా గిరిజాకుమారి, మండల జేసీఎస్ కన్వీనర్ కోటుం లోవరాజు, గనిశెట్టి సద్గురరావు, చిక్కం నాగబాబు, గుండుమోగుల వెంకట నారాయణ, బి.దుర్గావతి, శీలం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన: అర్హులందరికీ నవరత్నాలతో లబ్ధి చేకూరిందని జెడ్పీటీసీ సభ్యుడు నేల కిషోర్ అన్నారు. కాట్రేనికోన గ్రామ సచివాలయం–4 పరిధిలోని సత్తెమ్మచెట్టు వద్ద సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ అధ్యక్షతన గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. స్థానిక నాయకులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాబోయిన నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ మల్లిబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా నరసింహమమూర్తి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు సంసాని నాగేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, సతీష్, బొంతు అజయ్, సంగాని మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని కామనగురువు సచివాలయం–1 పరిధిలో సర్పంచ్ నక్కా అరుణకుమారి అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ, అభివృద్ధి పథకాల లబ్ధి వివరాల బోర్డును ఎంపీపీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, కార్యదర్శి ఎ.రాజేశ్వరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజులపూడి మురళీకృష్ణ, నక్కా చంద్రశేఖర్, ములపర్తి శ్రీను, వేముల రాజారావు, సంసాని అబ్బు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు



నల్లమిల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శ్రీకాంత్, ఎంపీపీ భాగ్యలక్ష్మి తదితరులు

- మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్
- అంబటివారిపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం

అమలాపురం రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గడప గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ అన్నారు. నల్లమిల్లి గ్రామ పరిధి అంబటివారిపేటలో గురువారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కంటి చూపు కోల్పోయి పదేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పింఛన్ ఇప్పించాలని స్థానికుడు కొంద్రు మహేశ్వరరావు కోరారు. దాంతో శ్రీకాంత్ స్పందించి మహేశ్వరరావుకు పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, సర్పంచ్ గోకరకొండ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ విపర్తి రమణ, ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు, కార్యదర్శి రెడ్డి శిరీష, రమణాతి పల్లయ్యశెట్టి, కేతా సూరిబాబు, పి.మల్లేశ్వరరావు, పెనుమాల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం దిగుబడిపై అంచనాల నమోదు



ధాన్యం దిగుబడి అంచనాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు

ఉప్పలగుప్తం: ఖరీఫ్‌లో పంటలు బాగా పండి అధిక దిగుబడులు సాధించామని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం గొల్లవిల్లిలో ఖరీఫ్‌లో ధాన్యం దిగుబడిపై అంచనాలు నమోదు చేశారు. ఎన్‌పీ 9558 (సంపద) వరి వంగడం ఎకరానికి 25 బస్తాలు దిగుబడి సాధించామని బోసుబాబు తెలిపారు. అనంతరం సన్నవిల్లిలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్ని పీఎం కిసాన్‌పై రైతులకు అవగాహన కల్పించారు. దాళ్వా పంటకు సిద్ధమవుతున్న రైతులు నానో యూరియాను వినియోగించాలని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో స్ప్రే చేయడానికి కిసాన్ డ్రోన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏడీ షంషీ, ఏఓ కుమార్‌బాబు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

శిశువు మృతి ఘటనపై విచారణ



శిశువు మృతి ఘటనపై విచారిస్తున్న విచారణాధికారి రాజీవ్‌సోని

యానాం: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన శిశువు అనంతరం మృతి చెందిన ఘటనపై గురువారం పుదుచ్చేరి నుంచి వచ్చిన ఆరోగ్యశాఖ కమిషనర్ రాజీవ్‌సోని పూర్తి స్థాయి విచారణ నిర్వహించారు. సుంకరపాలెం గ్రామానికి చెందిన గుడివాడ దుర్గాప్రైడిరాజు, దివ్య దంపతులకు నవంబర్ 15న యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడశిశువు జన్మించింది. నవంబర్ 16వ తేదీన శిశువు ఆరోగ్య పరిస్థితి విషమించింది. దీంతో తన బిడ్డకు సీరియస్‌గా ఉందని ఆసుపత్రి సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదని, మధ్యాహ్నం 3 గంటలకు కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేశారని తండ్రి దుర్గాప్రైడిరాజు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదుచేశారు. ప్రభుత్వ ఆదేశాలతో ఆరోగ్యశాఖ కమిషనర్ రాజీవ్‌సోని గురువారం యానాం వచ్చి విచారణ చేపట్టారు. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ దక్కలేదని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబసభ్యులు ఆయన ముందు కన్నీరుమున్నీరయ్యారు. విచారణలో డిప్యూటీ డైరెక్టర్ టి.రవిశంకర్, వైద్యసిబ్బంది ఉన్నారు.

'పులస' ప్రాజెక్ట్ జాతీయ సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక



జాతీయ సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలకు ఎంపికై పురస్కారం అందుకుంటున్న విద్యార్థిని దీపిక

అమలాపురం టౌన్: విజయవాడ కేఎల్ యూనివర్సిటీలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనల్లో జిల్లా ప్రాజెక్ట్ ఉత్తమంగా నిలిచి జాతీయ స్థాయి ప్రదర్శనలకు ఎంపికైంది. అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూలుకు చెందిన విద్యార్థిని చైతన్య దీపిక రూపొందించిన 'కోనసీమ సంపద పులసను సంరక్షించుకుందాం' ప్రదర్శన ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమలకుమారి, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్టేట్ కౌన్సిల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ట్రైనింగ్(ఎస్‌సీఈఆర్టీ) డైరెక్టర్ ప్రతాపరెడ్డి, మెంబర్ సెక్రటరీ ఆఫ్ కాస్ట్ అపర్ణ, రాష్ట్ర సైన్స్ సిటీ కోఆర్డినేటర్ జయరామ్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థిని దీపకకు నగదు పురస్కారం, ట్రోఫీ అందజేశారు. విద్యార్థిని దీపికను జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమలకుమారి ప్రత్యేకంగా అభినందించారు.

ధ్యానం వల్ల ఎన్నో ప్రయోజనాలు



పిరమిడ్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్

యానాం: ధ్యానం చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. గురువారం రాజీవ్‌బీచ్ రహదారిలోని రామకృష్ణ పరమహంస పిరమిడ్ 3వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ ధ్యానాన్ని తమ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు అన్యం రామకృష్ణారావు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో పోలీసుల ప్రత్యేక నిఘా

ఆలమూరు: ఆకతాయిల అల్లర్లు, ఆగడాలను నిరోధించేందుకు, దొంగతనాలను అరికట్టేందుకు ఆలమూరు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎస్సై ఎల్.శ్రీనునాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు ముఖ్య కూడళ్లలో రాత్రి వేళల్లో పహారా కాస్తున్నారు. సాయంత్రం సమయాల్లో రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. రాత్రిళ్లు ఇష్టానుసారంగా బైక్‌లపై తిరుగుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరిస్తున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులకు శాశ్వత భూహక్కు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- 72 మందికి భూహక్కు పత్రాల పంపిణీ

ముమ్మిడివరం: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కమిని పంచాయతీకి చెందిన 72 మంది లబ్ధిదారులకు 52 ఎకరాల భూమికి సంబంధించిన శాశ్వత భూహక్కు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న మిగులు భూములను నిరుపేదలకు పంపిణీ చేస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ కోలా గంగాభవాని, జెడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శివశంకరరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెన్మత్స చిట్టిరాజు, పెయ్యల చిట్టిబాబు, ఢిల్లీ నారాయణ, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశీ బాలమునికుమారి, జగతా పద్మనాభం, పాము చిట్టిబాబు, మట్టపర్తి సురేష్, సలాది రామచంద్రరావు, తహసీల్దార్ సీహెచ్ విజయశ్రీ, ఎంపీడీఓ జె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హక్కులు సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న విష్ణుమూర్తి తదితరులు

ముమ్మిడివరం: రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దళిత అకాడమీ అధ్యక్షుడు పానుగుమట్ల విష్ణుమూర్తి పేర్కొన్నారు. ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో టి.నాగరాజారావు అధ్యక్షతన పీపుల్స్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ యువ భారత్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ దేశాల్లో భారతదేశ రాజ్యాంగం అత్యంత అత్యున్నతమైందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఢిల్లీ నారాయణ, పుల్లైపు వెంకటేశ్వరరావు, కన్నీడి వెంకటేశ్వరరావు, బి.హరీష్, సీహెచ్ శ్రీనివాసరావు, కిషోర్, కె.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలి



ర్యాలీలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ మాధవి

తాళ్లరేవు: లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ వి.మాధవి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సెర్ప్, ఎన్ఆర్ఎల్ఎంల ఆధ్వర్యంలో జాతీయ ప్రచార కార్యక్రమం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా నెల రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం బాల్య వివాహాల నిరోధంపై ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం ఆర్.సన్యాసిరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు జె.ధనలక్ష్మి, ఎంఈఓలు మంగాయమ్మ, ఉమ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, వీఓఏలు పాల్గొన్నారు.

గొల్లవిల్లిలో లక్ష బిల్వార్చన



గొల్లవిల్లిలో లక్ష బిల్వార్చన చేస్తున్న భక్తులు

ఉప్పలగుప్తం: మండలంలోని గొల్లవిల్లి మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం పురోహితుడు భైరవభట్ల నాని ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శత సహస్ర బిల్వార్చన



ఉమా రామలింగేశ్వరస్వామికి శత సహస్ర బిల్వార్చన చేస్తున్న అర్చకులు

కాట్రేనికోన: మండలంలోని చెయ్యేరులో కార్తిక మాసం శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర సందర్భంగా గురువారం ఆకొండి మహేష్‌శర్మ ఆధ్వర్యంలో ఉమా రామలింగేశ్వరస్వామికి శత సహస్ర బిల్వార్చన చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు నడింపల్లి సూరిబాబు దంపతులు పూజలో పాల్గొన్నారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజ, మహాన్యాసం, విశేష ద్రవ్యాలతో ఏకరుద్రాభిషేకం, మహాలింగార్చన చేశారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణకు నిధులు

మామిడికుదురు: నాడు–నేడు కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం రూ.24.97 లక్షల నిధులు మంజూరు చేసిందని ఏఓ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అధికారులతో ఏర్పాటైన సమావేశంలో ఈ పనుల నిర్వహణపై చర్చించారు. 25 ప్రభుత్వ భవనాలు, మూడు ఇతర భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఈ నిధులతో ఆధునీకరిస్తామని అన్నారు. పనుల నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్ ఏఈఈ కృష్ణంరాజు అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి చేసే దిశగా కార్యాచరణ చేపట్టాలని ఎంఈఓ మోకా వెంకన్నబాబు సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పి.విజయలత, బి.అన్నపూర్ణ పాల్గొన్నారు.

బాలుడి వైద్యానికి చేయూత

మామిడికుదురు: గుండె సమస్యతో బాధపడుతున్న మామిడికుదురు గన్నేరుపుంతకు చెందిన బాలుడు ఇంగువ మనోజ్‌కుమార్ (3) వైద్యానికి గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంఘం రూ.36 వేల ఆర్థిక సాయం అందించింది. సంఘ ప్రతినిధి కట్టా భాస్కరరావు నేతృత్వంలో బాలుడి కుటుంబ సభ్యులకు ఈ సహాయాన్ని గురువారం సంఘ ప్రతినిధులు గుబ్బల శ్రీనివాసు, కట్టా శ్రీను, బైరిశెట్టి వెంకటరమణ, కడలి రాము, దొంగ శ్రీనివాసు అందించారు. యువశక్తి సేవా సంఘం సేవలను మండల శెట్టిబలిజ సంఘ ప్రతినిధులు కాండ్రేగుల శ్రీనివాస్, వాసంశెట్టి శంకర్రావు, యాండ్ర వీరబాబు, కడలి నూకరాజు కొనియాడారు.